## ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

**సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.**

**ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి.**

**వైద్య ఆరోగ్యశాఖపై జిల్లా కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష.**



**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిది)** ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టర్ తన చాంబర్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్,డిప్యూటీ డీఎంహెచ్ వోలు,ఇమ్యునైజేషన్ అధికారులు, వైద్యాధికారులు, ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, ఎస్టాబ్లిష్మెంట్, అకౌంట్స్ సూపరింటెండెంట్లు, ఏవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ,మలేరియా, వైరల్ ఫీవర్లు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, పాఠశాలలు, గ్రామపంచా యతీల్లో పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించిన కలెక్టర్, ఇమ్యునై జేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన చిన్నారికి టీకాలు అందేలా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఇతర వైద్య సిబ్బంది సమన్వయంతో గ్రామ గ్రామాన సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వైద్య సేవల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో సమగ్ర హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని, క్షయవ్యాధి, మధుమేహం తదితర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుప త్రి,ఇతర ప్రభుత్వ ఆసుపత్రు ల పనితీరుపై సమీక్ష నిర్వ హించిన కలెక్టర్, అవసరమైన చోట్ల మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీల నిర్వహణ తీరుపై వివరాలు అడిగి తెలుసుకు న్న కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ సేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డీఎంహె చ్వో,ఇమ్యునైజేషన్ అధికారులు ,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ మోడ్లోఎల్ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిది)** ఎల్ఆర్ఎస్ కింద ఫీజులు చెల్లించిన దరఖాస్తుదారులకు 100 శాతం ప్రొసీడింగ్స్‌ను సత్వరమే అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రక్రియను మిషన్ మోడ్లో వేగవంతంగా పూర్తి చేయాలని,ఎలాంటి జాప్యానికి ఆస్కారం ఇవ్వొ ద్దని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎల్ఆర్ఎస్ అమలు ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్లు,రెవెన్యూ,టౌన్ ప్లానింగ్,ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల సంఖ్య,పరిష్క రించిన దరఖాస్తులు,పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల వివరాలను సమగ్రంగా పరిశీలించిన కలెక్టర్,పెండింగ్‌కు గల కార ణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచిం చారు.ఫీజులు చెల్లించిన ప్రతి దరఖాస్తుదారుకు ఆలస్యం లేకుండా ప్రొసీడింగ్స్ అందిం చాలని,ఎల్ఆర్ఎస్ పథకంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతివారం ఎల్ఆర్ఎస్ దరఖా స్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహిస్తానని పేర్కొన్నారు. వేగవంతంగా వాటి పరిష్కా రానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సి పల్ కమిషనర్లు,సంబంధిత శాఖల అధికారులు అప్రమ త్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.పారిశుద్ధ్య వాహనాలు,ఫాగింగ్ యంత్రాలు,ఆయిల్ బాల్స్ తదితర అవసరమైన సామగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.విపత్తు నిర్వహణ బృందాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచి,భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి,పారిశుద్ధ్య చర్యలను మరింత ముమ్మరం చేయాలని పేర్కొన్నారు ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అశ్విని తానాజీ వాకడే,ప్రఫుల్ దేశాయ్,స్వామి,బషీర్, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ,టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంబూరు మోహన్ రావు కి ఘన సన్మానం



**తల్లాడ, జూన్ 16 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సంఘం కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన నంబూరు మోహన్ రావు ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించరు. ఈ సందర్బంగా అధ్యక్షులు నాగేశ్వరరావు, డిస్టిక్ కోఆర్డినేటర్ తల్లాడ గ్రామ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తల్లాడ గ్రామవాసి సౌమ్యులు నంబూరి మోహన్ రావు రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులుగా నియమించడం పట్ల అభినందనలు తెలిపారు. ఆయన మరెన్నో శిఖరాలను అవరోధించి పై స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నామన్నార ఈ కార్యక్రమంలో దగ్గుల నారాయణరెడ్డి , రేగళ్ల పుల్లారెడ్డి ,బెల్లంకొండ ఆంజనేయులు, శీలం వెంకటరెడ్డి ,మిట్టపల్లి కృష్ణ యాచవరపు వెంకటరెడ్డి ,కటికి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## ఎలగందల్ పాత రోడ్డు బ్రిడ్జి పనులను పరిశీలించిన గంగుల



**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి)** ఒకప్పటి కరీంనగర్ జిల్లా హెడ్ క్వార్టర్ ఎలగందుల అలాంటి చారి త్రక గ్రామం ఎలగందుల గత పాలకుల నిర్లక్ష్యం వల్ల తన పూర్వ వైభవాన్ని కోల్పోయిం దని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.కరీంనగర్ చారిత్రక వైభవానికి ప్రతీక అయిన ఎలగందల్ పాత రోడ్డు బ్రిడ్జి పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వ హించి పనుల పురోగతిని ఆరా తీశారు.2016 రేట్లకు అనుగుణంగా ఇప్పుడు ధరలు లేవని కావున ప్రస్తుత రేట్లకు అనుగుణంగా ఎస్టి మేషన్ రేట్లను రివైజ్ చేయా లని అధికారులకు సూచిం చారు.నాడు బీఆర్ఎస్ హయాంలో ఎవరూ అడగక పోయినా కేసీఆర్ ద్వారా 90 కోట్లు కేటాయించి ఎలగందుల పాత రోడ్ పై బ్రిడ్జి పనులను ప్రారంభించామని గంగుల కమలాకర్ అన్నారు.ఈ బ్రిడ్జి పూర్తయితే కరీంనగర్- ఎలగందల్,కరీంనగర్-సిరిసిల్ల జిల్లాల మధ్య 9 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని స్పష్టం చేశారు.అలాగే చుట్టూ నీటితో ఈ ప్రాంతం ఆహ్లాదంగా మారుతుందని,వాకింగ్ చేసే వారికి అనుకూలంగా ఉం టుందని టూరిస్ట్ స్పాట్ గా రూపాంతరం చెందుతుందని తెలిపారు.కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2025 లోపే పూర్తి కావాల్సిన పను లు ఇప్పటికీ పూర్తి కాలేద న్నారు.బావుపేట వద్ద రోడ్లు పాడై వాహనదారులు ఇబ్బంది పడుతున్నా కేంద్ర,రాష్ట్ర పాలకులు పట్టించుకోవట్లేదన్నారు.కేంద్ర మంత్రి,రాష్ట్ర మంత్రులు చూసి వెళ్ళారే తప్ప సమస్య పరిష్కరించలేదన్నారు. చివరికి తన సూచన మేరకు స్థానిక సర్పంచ్ ఆంజనేయు లు తాత్కాలిక రోడ్ వేసి ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించారని చెప్పారు. మేము కొత్త రోడ్లు అడగట్లేదు పాత నిధులను సద్వినియో గం చేసి ప్రాజెక్టులను మెయింటైన్ చేయమంటు న్నామని పేర్కొన్నారు.రాబోయే రెండు నెలల్లోగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అలాగే మానేరు రివర్ ఫ్రంట్ తో పాటు పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ వైఫల్యాలపై రోజుకో ప్రాజెక్ట్ వద్ద నిరసనలు చేపడతామని హెచ్చరిం చారు

## చెరువులు,కుంటల మరమ్మతులు వెంటనే చేపట్టాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**వంతెనల వద్ద ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి.**

**గుండ్ల చెరువుకు మైనర్ రిపేర్లు**



**కరీంనగర్:జూన్ 16 (తెలంగాణ వాణి ప్రతినిది)** వర్షాకాలం నేపథ్యంలో జిల్లా లోని చెరువులు,కుంటలు, వంతెనల వద్ద మరమ్మతుల అవసరం ఉన్నచోట వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.మంగళవారం కలెక్టర్ తన చాంబర్‌లో హుజూరాబాద్ మండలం లోని గుండ్ల చెరువు అంశంపై సమీక్ష నిర్వహించారు. ఇటీవల గుండ్ల చెరువు మత్తడి ఎత్తు పెంచడం వల్ల రైతులు నష్టపోతున్నారంటూ స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో,వాస్తవ పరిస్థితులను పరిశీలించేందు కు అధికారుల బృందాన్ని నియమించారు. డీఆర్‌ఓ స్వామి నేతృత్వంలో ని బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి నివేదిక సమర్పించింది.చెరువు మత్తడి ఎత్తు పెంచలేదని, కేవలం మైనర్ రిపేర్లు మాత్ర మే చేపట్టినట్లు అధికారులు నిర్ధారించారు.అదేవిధంగా తూములకు సంబంధించిన షట్టర్లను మరమ్మతు చేసినట్లు,చెరువులోకి డ్రైనేజీ నీరు చేరకుండా మళ్లింపు చర్యలు చేపట్టినట్లు అధికా రుల బృందం కలెక్టర్‌కు వివరించింది.మరో మార్గం ద్వారా చెరువులోకి చేరు తున్న డ్రైనేజీ నీటిని నియం త్రించేందుకు చర్యలు కొనసా గుతున్నాయని పేర్కొంది. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని చెరువులు, కుంటలు,వంతెనల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.భారీ వర్షాల సమయంలో ప్రజలకు ప్రమాదం జరగకుండా వంతెనల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రక్షణ చర్యలు చేపట్టడం, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ స్వామి,ఆర్డీవో జల కుమారి, పబ్లిక్ హెల్త్,ఇరిగేషన్ శాఖల అధికారులు,తహసీల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## శాతవాహన సామాజిక శాస్త్ర విభాగంలో కొండా దేవేందర్ కు పిహెచ్ డి పరిశోధక పట్టా



**కరీంనగర్ టౌన్ జూన్ 16 (తెలంగాణ వాణి)** శాతవాహన విశ్వవిద్యాలయంలోని విశ్వవిద్యాలయ కళలు,సామాజికశాస్త్ర కళాశాల లోని సామాజిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని పరిశోధక విద్యార్థి కొండ దేవేందర్ కు అందజేశారు. తన పరిశోధన గ్రంథం " ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఆఫ్ మైగ్రేట్ వర్కర్స్ ఇన్ పోస్ట్ కోవిడ్ – ఏ స్టడీ ఆఫ్ ఎరస్ట్ వైలే కరీంనగర్ డిస్ట్రిక్ట్" అనే పరిశోధక అంశం తీసుకొని సమాజ శాస్త్ర విభాగాధిపతి ఆచార్య సూరేపల్లి సుజాత పర్యవేక్షణలో పరిశోధన చేసి మౌఖిక పరీక్షలో నిరూపించిం చిన గ్రంథానికి డాక్టరేట్ డిగ్రీకి (పరిశోధక పట్టాకు) అర్హత సాధించినట్లు విశ్వవిద్యాల య పరీక్షల నియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ డిగ్రీకి పర్యవేక్షణ వహించిన సామా జిక శాస్త్ర విభాగ బి.ఓ.ఎస్ ఇ ప్రిన్సిపాల్ డా.కే.పద్మావతికి, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ కి,రిజిస్ట్రార్ సతీష్ కుమార్ కి,అధ్యాపకులకు పరిశోధక విద్యార్థి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉన్నాయి.

## బడి బాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం



**తల్లాడ, జూన్ 16 (తెలంగాణ వాణి)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్య పట్ల ఆసక్తి కల్పించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "బడి బాట" కార్యక్రమంలో భాగంగా వెంగన్నపేట ప్రాథమికొన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి నెమ్మకంటి దామోదర ప్రసాద్ ఖచిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్యారంభం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్య ప్రతి చిన్నారి హక్కు అని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆళ్ల నరసింహారావు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శుభ ముహూర్తాలకు వేళాయే

**మోగనున్న భాజాభజంత్రీలు**

**కళకళలాడుతున్న కళ్యాణ మండపాలు**



**కొడిపల్లి జూన్16 (తెలంగాణ వాణి ప్రతినిది)** అధిక జ్యేష్ఠ మాసంతో ఆగిన శుభ ముహూర్తాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. పచ్చని పందిళ్లు ముత్యాల తలంబ్రాలు, మహిళా సందడి పెద్దల దీవెనలతో నిజ జేష్ఠ శుద్ధ పాడ్యమి నుంచి బహుళ త్రయోదశి జూలై 12 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయని శ్రీ మాధవానంద స్వామి ముఖ్య శిష్యులు దేవి ఉపాసకులు, కొడిపల్లి వేద పండితులు కోలాచల రాజేశ్వరరావు శర్మ తెలిపారు. ఈ శుభకార్యాల్లో జిల్లా అంతటా సందడి మొదలుకానుంది. నిశ్చితార్థాలు, వివాహాలు జరుపుకోవడంతోపాటు నూతన గృహప్రవేశాలు, దేవాలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపకోత్సవాలు చేపట్టనున్నారు. వివాహ సంబంధాలు కుదుర్చుకున్న వారు ప్రస్తుతం కల్యాణ మండపాలు మాట్లాడుకోవడంలో నిమగ్నమయ్యారు. బంగారు ఆభరణాలు, కొత్త దుస్తులు, ఇతని సామాగ్రి కొనుగోలు చేయడంలో పెళ్లిళ్లు జరుపుకునే వారితో పలు పట్టణాలలో వ్యాపారాలు జోరందుకున్నాయి. ఈవెంట్ మేనేజ్మెంట్ వారికి గిరాకీ పెరిగింది. శుభ ముహూర్తాలు ఇవే. జూన్: 17,19,20,21,22,24,25,26,27,28 తేదీలో శుభ ముహూర్తాలు ఉన్నాయి. జూలైలో: 1,6,7,9,10,11 తేదీలలో 17 నుంచి అన్ని శుభ ఘడియలు ప్రారంభం కావడంతో మంచి రోజుల్లో శుభకార్యాలు చేసుకుంటే అంతా మంచే జరుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. నిజ జేష్ఠ శుద్ధ పాడ్యమి నుంచి బహుళ త్రయోదశి జూలై 12 వరకు సుమూర్తాలు ఉన్నాయని పెళ్లిళ్ల గృహప్రవేశాలు నూతన కార్యక్రమాలు జరుపుకోవచ్చని రాజేశ్వర శర్మ తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు రూ.18 వేల కనీస వేతనం ఇవ్వాలి

## ఎండీఓకు వినతిపత్రం అందజేసిన కార్మికులు



**తల్లాడ, జూన్ 16 (తెలంగాణ వాణి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం టీయూసీఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎండీఓ ఎ. శ్రీధర్‌రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం తల్లాడ అధ్యక్షుడు సంఘసాని శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీయూసీఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ లాల్మియా మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 13 వేల గ్రామపంచాయతీల్లో 54 వేల మంది నమోదిత కార్మికులతో పాటు మరో 6 వేల మంది నమోదుకాని కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.6 ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులకు రూ.14 వేల నుంచి రూ.18 వేల వరకు వేతనాలు చెల్లించాలని, లేదా జీవో నెం.60 ప్రకారం మూడు కేటగిరీలుగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తెస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యాలు లేకుండా పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రామకృష్ణ, యాకూబ్, వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, ఎల్లారావు, వేలాద్రి, సురేందర్‌రెడ్డి, సుజాత, ధనమ్మ, లక్ష్మి, రజిని, జ్యోతి, ప్రసన్నకుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.